# కరివేపాకు జీవితం

చల్లా రాధాకృష్ణశర్మ



"కరివేపాకు తెమ్మకోరూ, ఏం మనిషో యేమిటో!"

ఇవి అనంతరామయ్య అర్ధాంగి మాటలు. ఆయన అప్పుడే బజారునుంచి కాయగూరలు తెచ్చి, ఆ సంచీ వంటింట్లో వుంచాడు. సంచీ కుమ్మరించి, ఆశాభంగం చెందిన ఆ యిల్లాలు తడుముకోకుండా చెప్పినవే పై మాటలు.

అరటికాయలు, బెండకాయలు... యిలా కింద కుమ్మరించిన కూరగాయల్లో నాలుగైదు రకాలువ్నాయి. కొతిమేరకట్టలు కూడా వున్నాయి. అల్లం, పచ్చిమిరపకాయలూ వున్నాయి. కరివేపాకు తీసుకురావడం మరిచిపోయాడు అనంతరామయ్య!

"కరివేపాకు లేకపోతే రుచే లేదనుకోండి. ఒక్క వాక్యంలో తన నలభైయేళ్ల పాకశాస్త్ర పాండిత్యాన్ని, వృత్తి రహస్యాన్ని తెలియజేశాడు వంట బ్రాహ్మడు.

అనంతరామయ్య యేమీ మాట్లాడలేదు. కరివేపాకు కోసం ఎవరినో సైకిలుమీద బజారుకి

---

## మూడు గుర్తులు

డా॥ పి. నారాయణరెడ్డి

**1**

ఆగిపోలేదు
ఆరిపోలేదు
అలిసిపోయావు నువ్వు.
ఎలా తెలిసిందా ?
తెలిసిందిలే నువ్వు వెనక్కి
తిరిగి చూసినప్పుడు.

**2**

వేడి పోలేదు
ఊడి పోలేదు
ఓడిపోయావు నువ్వు.
ఎలా తెలిసిందా ?
తెలిసిందిలే నువ్వు నన్ను
తెగ తిట్టేనప్పుడు.

**3**

తరిగిపోలేదు
ఒరిగిపోలేదు
తప్పుకున్నావు నువ్వు.
ఎలా తెలిసిందా ?
తెలిసిందిలే నువ్వు తీసిన
తెగవేసినప్పుడు.

పంపించి, యితర పనుల్లో మునిగిపోయాడు.

కరివేపాకు కారణంగా వినిపించిన ఆ మాటలు అనంతరామయ్య కూతురు పార్వతి చెవుల్లో ఖంగు మన్నాయి. ఆమె తొలి సంతానానికి ఆ రోజు బారసాల. అందుకే యిల్లంతా కొంచెం హడావిడిగా వుంది; ముఖ్యంగా వంటింట్లో. ఇంతలో హాల్లోంచి దూసుకువచ్చిన మాటలు కూడా పార్వతి చెవుల్లో మారుమోగాయి.

"రేపట్నుంచీ బామ్మగారికి మాతో మాట్లాడే తీరికుండదు..."

"మనవడు బొద్దుగా తెల్లగా వున్నాడు..."

"మొహమూ ఆ కళ్లూ అంతా మీ అబ్బాయే..."

"రంగు మాత్రం మీదే."

"ఏం పేరు పెడుతున్నారు మనవడికి..."

"మీ మనవణ్ణి కూడా మీ అబ్బాయిలా ఇంజనీర్ని చెయ్యండి."

"ఇంజనీరుగా ఎందుకండి ? డాక్టరయితే బావుంటుంది ..."

"అవునవును. అప్పుడు రెండు చేతులా సంపాదించవచ్చు ..."

ఇవన్నీ విని పార్వతి ఆశ్చర్యపోయింది.

మనవణ్ణి చూసి ఎంతగానో మురిసిపోయింది పార్వతి అత్తగారు. మనవడు పుడితే బావుంటుందని మొదటి నుంచీ ఆవిడ అనుకుంది. అలాగే దేవుళ్లకూ మొక్కుకుంది. ఎలాగయితేనేం, ఆవిడ కోరిక నెరవేరింది.

అత్తగారి సంతోషం చూసి పార్వతీ సంతోషించింది. భర్త ముసిముసి నవ్వుల్ని చూసి మురిసిపోయింది ... కాని తాను ఎంత బాధ పడిందని ! ... మాటవరసకైనా ఎవ్వరూ ఆ సంగతి అడగరే ...

అసలు నెల తప్పినప్పట్నుంచీ పార్వతి ఆరోగ్యం అంత తృప్తికరంగా లేకపోయింది. ఏడో నెలలో పుట్టింటికి వచ్చింది. కంటికి రెప్పలా చూసుకునే తల్లి మరింత జాగ్రత్తగా ఆమెను చూడసాగింది. ఉన్నంతలో లోపం చెయ్యకూడదనుకున్న తండ్రి మందు మాకులు కొని తీసుకురావడంలో ముందు వెనకలు చూడలేదు.

తనవల్ల ఎంత ఖర్చవుతోందో యేమిటో! అనుకునేది అప్పుడప్పుడు పార్వతి మనస్సులో. కాని ఆడపిల్ల తండ్రికి యిది తప్పదు ! ఉన్నా లేకున్నా ఆ సమయంలో ఉన్నట్టుగానే ప్రవర్తించాలి ... నెలాఖరున ఏ వుద్యోగస్థుని చేతిలో డబ్బుంటుందని, అదృష్టవంతులు కొందరి దగ్గర తప్ప.

అనంతరామయ్యకు ఏదో ఆఫీసులో వుద్యోగం. నాలుగంకెల జీతం. కాని యింటిలో మట్టి పొయ్యి! ఆయన పెద్దకొడుకు బి. యస్సి. పాసయ్యాడు; ఉద్యోగం కోసం వెతుకుతున్నాడు. అప్లికేషన్లకింద సొమ్ము వ్యయమవుతోంది; సరిఅయింది కాకపోయినా అసలు ఉద్యోగమంటూ యేదీ రాలేదు. రెండో సంతానం పార్వతి. తన తాహతుకి మించి ఆమె పెళ్లి జరిపించాడు. మూడోది కూడా ఆడపిల్లే; చదువుకుంటోంది. ఆఖరి సంతానం మగపిల్లవాడు; ఎనిమిదేళ్లవాడు. ఇంకా మాటలు రాలేదు. ఆ విషయంగా ఆయన సంప్రతించని డాక్టరు లేదు; సందర్శించని బాబా లేదు. అనంతరామయ్యకు

# కరివేపాకు జీవితం

మాత్రం మనశ్శాంతి లోపించింది ...

ప్రసవ సమయంలో చాలా మందిలా పార్వతి బాధపడకపోయినా సుఖప్రసవం మాత్రం కాదు. ప్రైవేటు నర్సింగు హోములో చేర్పించిన యేడెనిమిది గంటల్లో ఆమెకు పురుడు వచ్చింది; పండంటి శిశువుని కన్నది.

నర్సింగు హోముకి వెళ్లిన వెంటనే ఆమెకు గది దొరకలేదు. అందువల్ల హాల్లో అరగంటసేపు కూర్చోవలసి వచ్చింది. ఆ అరగంటలోనూ సాటి స్త్రీల మనః ప్రవృత్తిని తెలుసుకోగలిగింది, వాళ్ల సంభాషణలు విని.

## ఉన్నవాడి పండుగ

అన్నపూర్ణవంటి ఆంధ్రలో
ఆకలని అల్లాడే అమాయకులు
ఆశల ఆలయ నిర్మాణం కోసం
కథలు వింటూ కలలు కంటూ
నిరాశ నిస్పృహలమధ్య
జీవనపోరాటం సాగిస్తున్నవేళ
పండగ వచ్చింది పెద్ద పండగ వచ్చింది
అతివృష్టి అనావృష్టి
అన్యాయం అరాచకం
దౌర్జన్యం దౌర్భాగ్యం
హత్యలు ఆత్మహత్యలు
ప్రమాదాలు ప్రదర్శనాలు
మతకల్లోలాలు మానభంగాలు
దేశం దశదిశలా వెర్రెత్తి
వీరవిహారం చేస్తున్నవేళ
పండగ వచ్చింది పెద్ద పండగ వచ్చింది
పెద్దోడికి పేరు తెచ్చి
పేదోడి పరువుతీసి
పరుగు పరుగున పారిపోయింది
అందుకే అది
ఉన్నవాడికి పండుగ
లేనివాడికి దండుగ

"శ్రీవాణి"

"ఏం పిన్నిగారూ ... మీ కోడలికి పురుడొచ్చిందా ?"

"ఆ ... మళ్లీ ఆడపిల్ల ..."

"అయితే ఖర్చులో పడ్డారన్నమాటే ..."

"ఆడపిల్లయితే ఖర్చనుకుంటారాంగాని, మగపిల్లలకి మాత్రం ఖర్చు పెట్టక్కర్లేదా ... మా మనవడికి ఒకటో క్లాసులో సీటు దొరకలేదు... చివరికి విసిగెత్తిపోయి, మా వారు సొంతంగా బడి పెడితే బావుంటుందనుకున్నారు ..."

"ఆడపిల్లలకి చదువులు అక్కర్లేదనా మీ అభిప్రాయం ?"

"ఎందుకు చెప్పండి, అదో దండగ ..."

"చదువులు చదివి మాత్రం ఏం లాభం లెండి ... ఉద్యోగాలు సద్యోగాలు దొరుకుతున్నాయి కనకనా ?"

"మీరెన్ని చెప్పండి ... ఈ రోజుల్లో ఆడపిల్లలైనా, మగపిల్లలైనా ... అందరికీ చదువు చెప్పించవలసిందే."

"ఒక విధంగా చూస్తే ఆడపిల్లలే నయమనుకోండి ... వాళ్లకి తలిదండ్రులంటే ప్రేమా, జాలీ వుంటాయి ... మగపిల్లలు మరీ కటికవాళ్లుగా తయారవుతున్నారు."

"ఎన్ని చెప్పండి, ముసలితనంలో పోషించేవాళ్లు మగపిల్లలే కదండీ ..."

"ఆ రోజులు పొయ్యాయి. ఎవరి సంసారాన్ని వాళ్లు దిద్దుకుంటే అదే మనల్ని పోషించినంత..."

స్త్రీలు కొందరు ఆడపిల్లలంటే చిన్నచూపు చూడడం చూసి పార్వతి బాధపడింది. ఆ బాధ ముందు ప్రసవవేదన అంత బాధనిపించలేదు. స్త్రీయే స్త్రీని ప్రత్యక్షంగానో పరోక్షంగానో పరిహసించడం అవమానకరం అనుకుంది. వయస్సు పైబడేకొద్దీ తానూ అలాగే ప్రవర్తిస్తుందేమో... పార్వతి మనస్సు చివుక్కుమంది.

డాక్టరమ్మ పార్వతిని చూడడానికి గదిలోకి వచ్చింది. ఆమెను చూసీ చూడగానే 'త్వరలో పురుడు రానమ్మా.' అంది సంతోషంతో. ఆవిడ అరవై వసంతాలు చూసిన అదృష్టవంతురాలు !

"నిజంగానా..." పార్వతి తల్లి ముఖం సంతోషంతో విప్పారింది. "ఎవరో ఒకరు... సుఖంగా ప్రసవిస్తే చాలు." అంది. అంత సంతోషం ఆమె ముఖంలో ఈమధ్య ఎన్నడూ కనిపించలేదు.

అప్పుడనుకుంది పార్వతి మనస్సులో, ఆడపిల్ల పుడితే బావుంటుందని.

ఆ రోజు బారసాల బాగ జరిగింది. ఎక్కువ మంది రాకపోయినా, ముఖ్యులంతా వచ్చారు.

వంట అద్భుతంగా వుందని అందరూ తెగ మెచ్చుకున్నారు. కొందరికి అరటికాయ కూర బాగా నచ్చింది. కొందరికి ముక్కల పులుసు నచ్చినంతగా మరేదీ నచ్చలేదు. మొత్తంమీద అందరూ తృప్తిగా భోజనం చేశారు.

అప్పుడు మళ్లీ పార్వతి మనస్సు పొద్దున వంటింట్లో జరిగిన కరివేపాకు సంభాషణమీదికి మళ్లింది. అంతా వంటను మెచ్చుకున్నారేగాని కరివేపాకుని ఎవ్వరూ తలవలేదు. అయితే మరి కరివేపాకు గతి... పారేయక తప్పదు.

ఎందుకో ఉన్నట్టుండి అనిపించింది పార్వతికి, తన జీవితం... తనలాంటి స్త్రీ జీవితం... కరివేపాకు కాకూడదని. తాను సంతానం కన్నది. నలుగురూ సంతోషించారు... కాని తాను పడిన బాధను ఎవ్వరూ అనుకోలేదు... స్త్రీల సమస్యలు పార్వతి మనస్సులో సుళ్లు తిరగసాగాయి.

వంటింట్లోంచి పార్వతి తల్లి అంటున్న మాటలు వినవస్తున్నాయి —

"కరివేపాకునలా ఎవరైనా పారేసుకుంటార్లా ? గిన్నెలో పెట్టి మూత పెడితే, వాడిపోకుండా వుంటుంది..."

కొంతసేపయిన తర్వాత —

"అదేమిటే పార్వతి ! పిల్లవాడలా యేడుస్తుంటే, బెల్లం కొట్టిన రాయిలా కూర్చున్నావ్ ?" అప్పుడే వంటింట్లోంచి వచ్చిన తల్లి మాటలు విని పార్వతి కళ్లు తెరిచింది.